# పారదర్శకంగా పనిచేయాలి

- సీసీ కెమెరాల ద్వారా తనిఖీలను పర్యవేక్షించాలి
- నామినేషన్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టిపెట్టాలి
- చెక్‌పోస్టుల వద్ద పక్కాగా తనిఖీలు చేపట్టాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



కరీంనగర్ కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి జిల్లా అధికారులు

కలెక్టరేట్, అక్టోబర్ 28: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు, పోలీసులు పారదర్శకంగా పనిచేయాలి..వాహనాల తనిఖీలను సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించాలి' అని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ దిశానిర్దేశం చేశారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల జిల్లా ఎన్నికల రిటర్నింగ్, పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, వంద శాతం పోలింగ్ కోసం తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఫామ్ -6,7,8, ఎలక్ట్రోరల్, జండర్ రేషియో, పోలింగ్ కేంద్రాలు, చెక్ పోస్టులు, ఇతర ఎన్నికల ఏర్పాట్ల నిర్వహణ, సంసిద్ధతపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఆయా జిల్లాల్లో ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఈవోకు జిల్లా ఎన్నికల అధికారులు వివరించారు. అనంతరం సీఈవో మాట్లాడుతూ సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన వివరాలను తెప్పించుకొని రాజకీయ పార్టీల సలహాలను స్వీకరించి, క్షేత్రస్థాయిలో సమీక్షించుకోవాలని సూచించారు. సీవిజిల్ యాప్, స్వీప్ కార్యక్రమాలపై గ్రామీణులకు అవగాహన కల్పించాలన్నారు. ఆర్‌వోల ద్వారా జారీ చేసే అనుమతుల గురించి తెలుసుకుని, పలు సూచనలు చేశారు. సువిధ మొబైల్ యాప్, యూజర్ చార్జీలపై క్షుణ్ణంగా వెల్లడించాలని, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల నుండి తీసుకోవాల్సిన అనుమతులకు సంబంధించి రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై తక్షణమే చర్యలకు ఉపక్రమించాలన్నారు. రాజకీయ పార్టీల పోస్టర్లు, వాల్‌రైటింగ్‌ను తొలగించాలన్నారు. చెక్ పోస్టుల్లో నిష్పాక్షికంగా తనిఖీలు చేపట్టాలని, పట్టుబడిన నగదు, ఆభరణాలను ఎన్నికల నియావళి మేరకు సీజ్ చేయాలని చెప్పారు. చెక్ పోస్టుల్లో పనిచేసే సిబ్బంది హాజరు, పనితీరును సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించాలన్నారు. బెల్ట్ షాపులు లేకుండా చూడాలని, ఇదివరకు జారీచేసిన లైసెన్సుడు ఆయుధాలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని స్పష్టం చేశారు. గతంలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదైన ప్రాంతాలపై దృష్టి పెట్టి పెంపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటరు జాబితాలో డూప్లికేట్, డబుల్ ఓటర్లు లేకుండా సరిచూసుకోవాలని, ఒకే ఇంటి నంబరుపై ఎక్కువ మంది ఓటర్లు ఉంటే వాటిని స్వయంగా పరిశీలించాలన్నారు. ప్రజలకు ఓటు ప్రాధాన్యత గురించి వివరిస్తూనే, దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం ఎన్నికల సంఘం అమలు చేస్తున్న ప్రత్యేక సౌకర్యాలపై వివరించాలన్నారు. ప్రతి పాఠశాలలో ఓటు విలువను తెలియజేప్పేలా సదస్సులు నిర్వహించి, పిల్లల తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులు ఓటు వినియోగించుకునేలా పిల్లలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యం జిల్లాల్లో స్వీకరించే ఫిర్యాదులు, వాటిపై తీసుకునే చర్యల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. నియోజక వర్గాలలోని గోడౌన్లు, షాదీఖానాలు, అనుమానిత గృహాల్లో తనిఖీలు చేపట్టాలని, బ్యాంకు అధిక లావాదేవీలపై దృష్టి సారించి, వాటి వివరాలను జిల్లా ఎన్నికల అధికారులకు, బ్యాంకర్లు తెలియజేయకపోతే అట్టి వివరాలు సీఈవో ఆఫీసుకు పంపించాలన్నారు. క్యూఆర్ కోడ్, సరైన పత్రాలు లేకుండా బ్యాంకులు తరలించే నగదును సీజ్ చేయడంతో పాటు వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్బన్, రూరల్ ప్రాంతాల్లో బీఎల్‌వోలు నిర్వహించే ఎన్నికల విధులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని కోరారు. నవంబర్ 3 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటుతో పాటు ప్రక్రియను వీడియో రికార్డు చేయించాలని తెలిపారు. ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే తదుపరి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పోలింగ్ రోజు మరింత కట్టుదిట్టంగా వ్యవహరించాలని, ఎన్నికల సామగ్రి అప్పగింత, తరలింపులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, సీఈవో కార్యాలయానికి ఎప్పటికప్పుడు నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు డీజీ సంజయ్ కుమార్ జైన్, డీఐజీ కె. రమేశ్‌నాయుడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారులు ప్రఫుల్ దేశాయ్, యాస్మిన్‌బాషా, ముజమ్మిల్ ఖాన్, భీమ్యా నాయఖ్, రామగుండం సీపీ రెమా రాజేశ్వరి పాల్గొన్నారు.

## డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

- ఆర్టీసీ జోనల్ ఈడీ వినోద్‌కుమార్

తెలంగాణచౌక్, అక్టోబర్ 28 : డ్రైవర్లు ప్రయాణ సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆర్టీసీ కరీంనగర్ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్‌కుమార్ సూచించారు. కరీంనగర్ బస్టాండ్ ఆవరణలో శనివారం డ్రైవర్లనుద్దేశించి మాట్లాడారు. ప్రయాణికులను గమ్యస్థానం చేర్చే వరకు డ్రైవర్లదే బాధ్యతన్నారు. రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తగా బస్సులను నడిపించాలని సూచించారు. రవాణా నియమ నింబంధలు పాటించాలన్నారు. అధిక వేగంతో ఇతర వాహనాలను ఓవర్ టేక్ చేయడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం చట్ట రీత్యా నేరమని హెచ్చరించారు. ప్రమాదరహిత సంస్థగా దేశ వ్యాప్తంగా అవార్డులను అందుకున్న టీఎస్ ఆర్టీసీకి మరింత పేరు తెచ్చేలా డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది కృషి చేయాలన్నారు. ఇక్కడ బస్‌స్టేషన్ ట్రాఫిక్ కంట్రోలర్ మేనేజర్ రజనీకృష్ణ, ఈడీ కార్యదర్శి యుగేందర్‌రెడ్డి ఉన్నారు.

## కొండగట్టు ధర్మపురి ఆలయాల మూసివేత

- చంద్రగ్రహణం సందర్భంగా క్లోజ్
- నేడు సంప్రోక్షణ అనంతరం భక్తులకు అనుమతి

ధర్మపురి/మల్యాల, అక్టోబర్28: సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా శనివారం జగిత్యాల జిల్లాలోని ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి, కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి, ఆలయాలను అధికారులు మూసివేసారు. శనివారం రాత్రి 1.05గంటల నుంచి రాత్రి 2.21గంటల దాకా చంద్ర గ్రహణం ఏర్పడనున్నందున మధ్యాహ్నం 2గంటలకే ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలను మూసివేశారు. తిరిగి ఆదివారం ఉదయం సంప్రోక్షణ, పుణ్యాహవచనం, గ్రహణ హోమం అనంతరం 9గంటలకు భక్తులను దర్శనానికి అనుమతిస్తామని చెప్పారు.

## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్

- సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు
- ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు



స్టోర్స్ ను పరిశీలిస్తున్న సీఎండీ గోపాల్ రావు

ముకరంపుర, అక్టోబర్ 28: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తూ క్షేత్రస్థాయిలో సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు అధికారులను ఆదేశించారు. కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం ఎన్పీడీసీఎల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారులతో అంశాల వారీగా సమీక్ష నిర్వహించారు. నాణ్యమైన సరఫరాకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని సూచించారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యాసంగి సీజన్ కోసం నాణ్యమైన నిరంతర సరఫరాకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్రేక్ డౌన్ వైఫల్యాలను నియంత్రించాలన్నారు. ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోవడం, మరమ్మతుల్లో జాప్యం లేకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. స్టాక్ పొజిషన్‌పై సమీక్షించారు. వినియోగదాల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఓవర్ లోడ్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యం మేరకు విద్యుత్ బిల్లులు వసూళ్లు చేస్తూ రెవెన్యూను పెంచాలని సూచించారు. అనంతరం జిల్లా స్టోర్స్‌ను పరిశీలించారు. సమావేశంలో డైరెక్టర్లు వెంకటేశ్వర్‌రావు, గణపతి, మోహన్‌రెడ్డి, సీజీఎంలు రాజీవ్ హన్, ప్రభాకర్, సంధ్యారాణి, తిరుపతిరెడ్డి, డీఈ(టెక్నికల్) అనిల్‌కుమార్, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల ఎస్‌ఈలు గంగాధర్, సుదర్శనం, సత్యనారాయణ, డీఈలు శివరాములు, తిరుపతి, రవి, విజేందర్‌రెడ్డి, చంద్రమౌళి, రాజం, తిరుపతి, లక్ష్మీరెడ్డి, కాళిదాసు, గోపికృష్ణ, గంగారాం, రాజిరెడ్డి, తిరుపతి, ఏడీఈలు, ఏఈలు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ సండే క్లాసిఫైడ్స్

**BUSINESS OFFER**



★ప్రముఖ కంపెనీలో.. ఇన్వెస్ట్‌మెంట్ పార్ట్‌నర్‌గా నెలకు మీ పెట్టుబడిపై 10% డివిడెండ్, ప్రతిరోజు ఆదాయం, 24/7 any time బ్యాంక్ ద్వారా విత్ డ్రా. Free ట్రైనింగ్: 9392870811.
NT-318050-All

**SHOP FOR SALE**



★వేములవాడ 2వ బైపాస్ రోడ్‌లో 900 Sq Feet ల రెండు షెటర్లలో ఉన్న రాజన్న ఆటో మొబైల్స్ స్పేర్స్ పార్ట్స్ మరియు ఫర్నీచర్‌తో అమ్మబడును. సంప్ర॥ సెల్: 9440304924
NTK-316902

**వర్కర్స్ కావలెను**

★స్టార్ మెన్స్ పార్లర్‌లో పనిచేయుటకు ఇద్దరు లేదా ముగ్గురు వర్కర్స్ కావలెను. జీతం: 12 వేల నుండి 18 వేల వరకు ఇవ్వబడును. కళాభారతి ఎదురుగా , కరీంనగర్ సెల్: 9985228626
NTK-316662

**WANTED**



★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

★ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424-All

★ఏరియా వైస్ మార్కెటింగ్ పీపుల్ కావలెను. M/F మీ ఏరియాలో పని చేయడానికి వ్యాపార అవకాశం డిస్ట్రిక్ట్ మండల్ ఏజెంట్స్ కావలెను. డైరెక్ట్ కంపెనీ, P/F టైం. Ph: 9550202447.
NT-320317

**WANTED DEALERS/AGENTS**

★Daddys Road QR DECALS (యాక్సిడెంటల్ అలర్ట్, పార్కింగ్ సమస్యలు రోడ్ యాప్) కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని అన్ని మండలాల వారీగా డీలర్స్ కావలెను. సెల్. 98495 27174.
NTK-00000

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

